
# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



వేల్పూర్‌లో యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

## మంత్రి వేముల సమక్షంలో..

వేల్పూర్/బాల్కొండ, అక్టోబర్ 28 : నిజామాబాద్ జిల్లాలో బీఆర్‌ఎస్‌లోకి చేరికల జోరు కొనసాగుతున్నది. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారు. సీఎం కేసీఆర్ జనరంజక పాలన, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, యువకులు శనివారం వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మోర్తాడ్ మండలం శెట్‌పల్లి గ్రామం నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు, భీమ్‌గల్ మండలం మెండోరా, భీమ్‌గల్ పట్టణం నుంచి కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువకులు సుమారు 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. అంక్సాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు లక్కోరా ఏఎన్‌జీ ఫంక్షన్ హాల్‌లో మంత్రి వేముల సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ప్రశాంత్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బాల్కొండ, బుస్సాపూర్, నాగపూర్, కిసాన్‌నగర్, వన్నెల్(బి), ఇత్వార్‌పేట్ గ్రామాల నుంచి 656 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

## మంగళ, బుధవారాల్లో
# కామారెడ్డికి కేటీఆర్...!

- మండలాల వారీగా బీఆర్‌ఎస్ పార్టీ సమీక్ష...
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ వెల్లడి...

నిజామాబాద్, అక్టోబర్ 28, (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఈ నెల 31, నవంబర్ 1వ తేదీన కామారెడ్డి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. కామారెడ్డి నుంచి గులాబీ బాస్ కేసీఆర్ పోటీ చేస్తున్నందున భారీ మెజార్టీయే లక్ష్యంగా శ్రేణులను సమాయత్తం చేయబోతున్నారు. ఇప్పటికే కార్యకర్తలతో సమీ క్ష సమావేశాన్ని నిర్వహించారు. మండలాల వారీగా హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించారు. తాజాగా మండల కేంద్రాల్లోనే శ్రేణులతో కలిసి ప్రత్యేకంగా భేటీ కాబోతున్నారు. ఈ మేరకు పర్యటన ఖరారైందని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 31న కామారెడ్డి టౌన్, కామారెడ్డి రూరల్, పాత మాచారెడ్డి మండలాల కార్యకర్తలతో కేటీఆర్ సమావేశం కానున్నారు. నవంబర్ 1న పూర్వ దోమకొండ, భిక్కనూర్ మండలాల్లోని శ్రేణులతో సమీక్ష నిర్వహిస్తారని ముజీబుద్దీన్ చెప్పారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు వెల్లడించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పోటీ చేస్తున్న కా మారెడ్డి నియోజకవర్గంలో ప్రజలంతా స్వచ్ఛందంగా మద్దతు తెలియజేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యం గా పని చేస్తున్నట్లుగా ఆయన ప్రకటించారు.

## మంచిప్ప నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్‌లోకి..



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్ (ఖలీల్‌వాడి)/నిజామాబాద్ రూరల్, అక్టోబర్ 28 : మండలంలోని మంచిప్ప సర్పంచ్ సిద్ధార్థ్ ఆధ్వర్యంలో మంచిప్ప గ్రామంలోని వడ్డెర కులానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 30 కుటుంబాలు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరాయి. బీఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిగాల ఆధ్వర్యంలో భారీగా చేరికలు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 28 : వివిధ పార్టీలకు చెందిన సుమారు 500 మంది నాయకులు, కార్యకర్తలు అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఓ వైపు ప్రచారం జోరుగా కొనసాగుతుండగా.. మరోవైపు వివిధ పార్టీల నాయకులతో గులాబీ పార్టీ దూసుకుపోతున్నది. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ.. 2014కు ముందు నిజామాబాద్ నగరం ఎలా ఉంది, ప్రస్తుతం ఎలా ఉందో ప్రజలకు గుర్తుచేయాలని, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని పార్టీలో చేరిన వారికి, కార్యకర్తలకు సూచించారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, నవీద్, ఇక్బాల్, సిర్ప రాజు, రాజేంద్రప్రసాద్, మల్లేశ్‌యాదవ్, అక్బర్‌హుస్సేన్, విక్రమ్‌గౌడ్, పంచరెడ్డి సూరి, అంతరెడ్డి దేవి, బంటు బలరాం, నరేందర్, అనిల్‌రావు, చింతకాయ రాజు, బిల్ల మహేశ్, నర్సింహ, పుప్పాల రవి పాల్గొన్నారు.



నిజామాబాద్‌లో యువకులకు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిగాల గణేశ్‌గుప్తా

## ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో..



జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాదిగ సంఘం సభ్యులు

ఆర్మూర్, అక్టోబర్ 28 : మండలంలోని అంకాపూర్ గ్రామం ఎమ్మెల్యే నివాసంలో శనివారం డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్ గ్రామానికి చెందిన మాదిగ సంఘం సభ్యులు ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజనరేందర్,బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం..



మంత్రి వేములకు ఏకగ్రీవ తీర్మానపత్రం అందజేస్తున్న సంఘు సభ్యులు

బాల్కొండ, అక్టోబర్ 28 : మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన తాంబూర్ మున్నూరుకాపు సంఘంలోని 53 కుటుంబాలు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం కాపీని మండల కేంద్రంలో అందజేశారు. రాబోయే ఎన్నికల్లో మంత్రికి మద్దతుగా నిలుస్తామని అన్నారు.

## సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



బాన్సువాడ లో సీఎం బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ, అక్టోబర్ 28 : బాన్సువాడకు ఈ నెల 30న సీఎం కేసీఆర్ రానున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీక్లి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సభా, వాహనాల పార్కింగ్ స్థలంలో ఏర్పాట్లను డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులకు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. డీసీసీబీ చైర్మన్ వెంట స్పీకర్ సోదరుడు పరిగె శంబురెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అలిమొద్దీన్ బాబా, స్పీకర్ వ్యక్తి గత సహాయకుడు భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.